## వనితాలోకం:

# అన్నపూర్ణమ్మ అనుభవం

"ఆన్ట సీరియస్ స్టార్ట్ ఇమిడియట్లీ" అని టెలిగ్రాం అందగానే, సంసార సమేతంగా, రెక్కలు గట్టుకుని వాలాడు, కృష్ణుడు.

"అన్నయ్యా, వొదినా వొచ్చేరే?" అన్నాడు రాముడు. సీత లేచి, వాళ్ళకు కాళ్ళు కడుక్కొందుకు నీళ్లందించింది. ఆగంతుకులంతా లోపల ప్రవేశించారు.

"ఏం అక్కా! ఎలా వుంది?" అన్నాడు కృష్ణుడు.

అరవై ఏళ్ళు పైబడ్డ అన్నపూర్ణమ్మగారు గదిలో ఓ మూలగా మంచంమీద పడుక్కొని వుంది. ఆఖరి సందర్శనంకోసం అక్కడ చేరిన భాస్కరం, వాడి భార్య; సూరమ్మ, ఆవిడ పిల్లలూ, అంతా తలో మూలా కూచున్నారు. ఆవిడ సోదరులు కూడా త్వరలోనే వొస్తారని భావించబడింది.

అందులో కొందరికి దొడ్డమ్మా, పెద్దత్తగారూ, చెల్లెలూ ఈవిధంగా ఆవిడతో తలో వరుసా వున్నా, అందరూ ఆవిడ్ని అక్కా అనే పిలుస్తారు దానికి కారణం ఆవిడ తండ్రి రెండు పెళ్లిళ్ల బాపతూ పదిమంది చెల్లెళ్ళూ, పదిమంది తమ్ముళ్లూ వుండడమే. వాళ్ళు 'అక్కా' అని పలుస్తుంటె అందరికీ అదే వరుసైంది

"ఇప్పటికి చావకుండా ఇలా వున్నాను" అంది ఆవిడ మూలుగుతో.

కృష్ణుడు మంచంపై కూచున్నాడు. అతని భార్య రుక్మిణి "టెలిగ్రాం చూసి హడలెత్తిపోయాం; మిమ్మల్ని చూడగలుగుతా మనుకోలేదు" అంది.

"వీడికోసమే అన్నట్టు ప్రాణాలు నిలిచి వున్నాయి. వాడి గొంతు వినపడింది. ఇంక నాకు నిశ్చింతే. కావాల్సిం దేమీ లేదు" అంది అన్నపూర్ణమ్మగారు.

కృష్ణుడు అందుకుని, అదేమిటే అక్కా అలాఅంటావ్. నువ్వింతకో పడేళ్ళైనా బతుకుతేనేగా మా పిల్లల బాగోగులు చూడగలిగేది. అప్పుడేగా నీ కానందం కలిగేది" అన్నాడు.

"ఆనందం" అని బాధగా నవ్వింది అక్క. అందరి గుండెలూ ఝల్లుమన్నాయ్.

"అదేమిటండీ అత్తగారూ? మీ ఆసరా చూసుకు నేగా మేమంతా కాలాన్ని గడుపుతుంటా" అంది సీత.

భాస్కరం "అవునే, అక్కా, వొదిన చెప్పింది నిజమే. మమ్మల్నందర్నీ పెంచి పెద్దచేశావు, నువ్వే మా ఆరాధ్య దైవం" అన్నాడు.

"బాగా చెప్పారు" అంది భాస్కరం భార్య భానుమతి.

"ఏరిరా? నీ పిల్లలేరీ? ఇలా తీసుకురా" అంది అన్నపూర్ణమ్మగారు.

కృష్ణుడు వాళ్ళను దగ్గరికి తీసుకువెళ్లాడు. చేతుల్తో తడుముతో ఇలా సణిగింది: "ఏం

## శొంఠి కృష్ణమూర్తి

పిల్లలో? ఏం పెంపకాలో? అంతా చిక్కిపోయారు. పట్నవాసాల్లో మీ విలాసాల్లో పడి పిల్లలపోషణ గురించి జాగ్రత్తపడడమే లేదన్నమాట."

అందరూ మౌనం వహించారు. గోడమీది గడియారం మూడుకొట్టింది రాముడు కనుసైగ గ్రహించిన సీత వంటింట్లోకి వెళ్లింది. మరో పదినిమిషాల్లో అందరూ కాఫీలు తాగసాగారు.

ఆ చుట్టుపక్క లెవ్వరూ అన్నపూర్ణమ్మగార్ని ఎరగనివాళ్ళు వుండవుండరు. అందరూ "ఆవిడ మహా ఉత్తమురాలు; నిస్వార్థురాలు; ఇతరుల సేవలో కండల్ని కరిగించుకున్న ధీరురాలు" అంటారు.

జైలుకు వెళ్లలేదు; లాటీదెబ్బలు తినలేదు; ఎమ్. ఎల్. ఎ. కాలేదు. ఐతే ఏమిటి ఆవిడ గొప్పతనం అనిపించవచ్చు మీకు. ఎవళ్లి కుటుంబసేవ వాళ్ళు చేసుకోవడమూ ఘనకార్యమేనా అని ప్రశ్నిస్తే నేనూ జవాబుచెప్పలేను. ఏమైనా నా దృష్టిలో స్వార్థత్యాగం ఎప్పటికీ గొప్పదనే!

భారత స్త్రీల స్వార్థరహిత సేవాభిలాష లోని గొప్పతనం మామూలు కొలతలకి అందని విలువగలది.

భాస్కరం వెళ్లి మందులు అందించసాగాడు. భాస్కరం భార్య భానుమతి అల్లరి చేస్తున్న పిల్లలకి ఆటవస్తువు లందించి బయటకు పంపేసింది.

"మాడరా కృష్ణుడూ, నా కెందుకు ఈ మందులూ, మాకులూ, డబ్బు వృధా"

"అదికాదే నీకంటె ఏ డబ్బు ఎక్కువ ముఖ్యం?"

అంతలోకి ఊరి పెద్ద శ్రీ శంకరశాస్త్రిగారొచ్చారు. అందరూ లేచి నిలబడ్డారు. ఆయనది అన్నపూర్ణమ్మగారి వూరే. చాలా


మహిళామణులకు మహత్తర సేవ

అర్థ శతాబ్దికి పైగా చేయుచున్న అనుపమ ఔషధము




ప్రసిద్ధ గర్భాశయ రోగ నివారిణి

అన్ని మందుల షాపులలో దొరకును

కేసరి కుటీరం లిమిటెడ్
మదరాసు-14

తెలుగుజిల్లాలకు, నైజాముకు ఏజంట్లు:
శ్రీ సీతారాం జనరల్ స్టోర్సు
బెజవాడ, సికింద్రాబాదు.



పంచతంత్రం

బొమ్మల కథల పుస్తకం

మొదటి భాగం

(మిత్రభేదం, మిత్రలాభం)

కర్త: కీ॥ శే॥

విశ్వాత్ముల నరసింహమూర్తి

వెల: రూ. 1-80

ఆంధ్రగ్రంథమాల, మద్రాసు.

## ★ అన్నపూర్ణమ్మ అనుభవం ★

హారతు చుట్టరికం. అయినా ఎంతో ఆత్మీయత వున్నట్టుగా వుంటాడు. ఆయన్ని అసలు 'గ్రామబంధు' అనవచ్చు. ఆ వూళ్లో ప్రజలు కలిగే కష్టనష్టాలలో ఆయన భాగ స్వామి కాకుండా వున్న కేసులు చాలా తక్కువ.

"ఏమే పూర్ణా! చాలా జబ్బుపడ్డావుట. ఎలావుందో చూద్దామని వచ్చాను" అన్నారు.

అన్నపూర్ణమ్మ "నిమిషాలం లెక్కిస్తున్నా" నంది.

"ఎన్యాగాలివి. తల్లీ తండ్రీ లేని పిల్లల్ని ఆగుపని పెంచి పెద్దవాళ్లను చేశావు వాళ్ల చేతుల్లోనే సుఖంగా నీ ఆఖరి తీసుకొం


"ఎంతో తెల్లనిది—ఎంతో శుద్ధమైనది—
లక్స్ టాయిలెట్ సబ్బుయొక్క నురగ ఎంతో
మెత్తగాను, సువాసనగాను ఉంటుంది"

అని బి. ఎస్. సరోజ
చెప్పుచున్నది




ఇండియాలో
తయారు
చేయబడినది



లక్స్ టాయిలెట్ సబ్బుయొక్క సమృద్ధియైన మెత్తని నురగ మీ చర్మముయొక్క సహజ అందాన్ని వెల్లడిస్తుంది. బి. ఎస్. సరోజా ఇలా చెప్పుచున్నది: "ఈ తెల్లని పరిశుద్ధమైన సబ్బును ఎప్పుడూ వాడుట వల్ల చర్మమునకు అద్భుతమైన మార్పు ఏర్పడుతుంది. చాల లోపలి భాగమునుకూడ శుభ్రపరచు దీని నురగ చర్మ రంధ్రాలలో చొచ్చి చర్మాన్ని పుష్పరేకువలె మృదువుగాను, సొగసుగాను వుంచుతుంది."

"...నే నెల్లప్పుడూ నా చర్మ సౌందర్యానికి సొగసును గలిగించే లక్స్ టాయిలెట్ సబ్బునే వాడుతాను."

**గొప్ప వార్త!**

శరీరమంతా సౌందర్యముగా నుండుటకు
క్రొత్త
**పెద్దసైజు సబ్బు**
ఇప్పుడు దొరకుచున్నది.
ఇవ్వాళే దానిని వాడి చూడండి.

సినీమా తారలకు సౌందర్యమునిచ్చు సబ్బు ★

LTS. 423-X52 TL

గురుపుతున్నావు. అంతకంటె కావాల్సిందేది?"

అన్నపూర్ణమ్మగారు నీరసంగా "నేను వుంటుంది - భగవంతుడి దయ" అందంతే!

"వస్తానమ్మా" అని ఆయన లేచి, తక్కిన వాళ్ళతో "అవసరమైతే మళ్ళీ కబురు చెయ్యండి" అని, "పూర్ణా! మందులు తప్పక తీసుకో. వాళ్లకు నీకన్నా పెద్ద దిక్కెవ్వరు? నువ్వెంత ఎక్కువ కాలం బతికితే అంత నయం వాళ్లకు" అని పూర్ణమ్మను హెచ్చరించి, వెళ్ళిపోయారు.

కాసేపు నిశ్శబ్దం—అన్నపూర్ణమ్మ ఊపిరి తప్ప కొద్దిసేపట్లో అదీ క్షీణించింది. అందరి మొహాలు దిగాలుపడి వున్నాయి—యుగాంతాన్ని ఎదురుచూస్తున్న ప్రజల మొహాల్లా.

ఉండుండి అన్నపూర్ణమ్మగారు "ధన్యురాల్నిట!" అని ఫక్కున నవ్వింది-మృత్యుగహ్వరంలోనుండి వినవస్తున్న నవ్వు - 'యముని కారెనుబోతు మెడలోని ఇనుపగంటలు మోగి'నట్టున్న నవ్వు.

అందరూ ఉలిక్కిపడ్డారు.

"డెలీరియం కాదుకద!" భాస్కరం అనుమానించినాడు.

"చూద్దాం ఉండు" అని రాముడు పరిశీలనలో పడ్డాడు.

"అదేమిటే ఆ నవ్వు" అన్నాడు కృష్ణుడు.

"అత్తగారూ అలా నవ్వకండి, ఆయాసం ఎక్కువవుతుం"దని హెచ్చరించింది సీత.

గుర్నాథ ఆవిడ్ని పట్టుకో బోయింది.

"ఎందుకు నవ్వుతున్నారు? అదృష్టవంతులు గాక మీకేం లోటు?" అంది భాస్కరం భార్య భానుమతి.

అన్నపూర్ణమ్మగారు నవ్వు ఆపింది. అందరూ వింతగా చూడసాగారు.

కొంతసేపున్నాక "ఇంకా అంతా మంచం చుట్టూ కూచోండర్రా" అంది ఆవిడ. అందరూ మంత్రముగ్ధుల్లా ఆసీనులయ్యారు.

అన్నపూర్ణమ్మగారు ఆగి ఆగి, లేని ఓపిక తెచ్చిపెట్టుకుంటూ చెప్పసాగింది.

"అవును. మీ అందరికీ అలాగే అనిపిస్తుంది - నేను ధన్యురాల్ననీ, అదృష్టవంతురాల్ననీ. అందులో అబద్ధం ఏమీ లేదు. నా ఆఖరిరోజు లీవిగా వెడతాయని ఎవరూ అనుకోలేదు. అందుకే నేనూ సంతోషిస్తున్నా.

"కాని.. నా జీవితం మీకు పూర్తి తెలీదు-ఎదో అక్కడక్కడా ఏవో కొన్ని సంఘటనలు కొందరికి మాత్రమే తెలుసు.

"ఈ తుదిఘడియలో మీకు నా హృదయంలో దాగిన ఆరాటాన్ని, మీకు తెలీని విషయాల్ని, చరిత్రకందని అంశాల్ని చెప్పి నా మనోభారం తగ్గించుకుందామని వుంది."

ఆగి వూపిరి తీసుకుంది. సీత గ్లూకోజ్ నీళ్లు అందించింది. అందరి ఆసక్తి అధికమై తల్లో, చెవులూ పెద్దవిచేసుకుని ఏకాగ్రతతో ఆలకిస్తున్నారు.

అన్నపూర్ణమ్మగారు మళ్లా అందుకుంది: "మాది చాలా గొప్ప కుటుంబం. చాలా ఆస్తిపరులు కూడా! మా వంశం పేరు దేశదేశాల్లో మారుమోగింది. మా యింట్లో రెండు ఆవులూ, మూడు గేదెలూ వుండేవి. నాకు జ్ఞాపకం వున్నంతవరకూ ఎప్పుడూ రెండు గాదెలకు తక్కువ కాకుండా ధాన్యం వుండేది. వచ్చిన నలుగురూ 'లేదు' అనే మాట వినకుండా భోజనంచేసి వెళ్లేవారు.

"నాకు పదేళ్ళు వచ్చేవరకూ మా స్థితి అంత మహోన్నతంగా వుండేది.

"తర్వాత పరిస్థితి దిగజారింది. నాన్న ఏదో బెల్లపు వర్తక మారంభించి పెద్ద దెబ్బతిన్నాడు. అదిగాక కొంతమంది ఆయన్ని పేకాటలోకి దింపారు. దాంతో ఆయన పాండిత్యమంతా గంగలో కల్సింది. మైసూరు మొదలైన సంస్థానాలు దర్శించి పొందిన 'సార్వభౌమ తర్కోపాధ్యాయ' మున్నగు బిరుదులు నిష్ప్రయోజనాలయ్యాయి. త్వరలోనే ఆస్తి కరిగిపోయింది. ఉన్న ముప్ఫై ఎకరాలు ఎవరికో అమ్మి ఇల్లుమాత్రం దక్కించుకున్నాడు.

"ఆదుర్భరపరిస్థితుల్లోనే నాకు పెళ్ళి చెయ్యాలని తలుచుకున్నది మా మేనత్త. మా నాన్నాకి పెళ్ళి ఖర్చుగా, తగిన సంబంధం, పైగా సంబంధాలు దొరకపోతూ ఉంటే చివరికి నన్ను మా బావకే ఇవ్వాలనుకున్నారు. అదే మా మేనత్తవేసిన ఎత్తుకూడా.

"మా బావ అమాయకుడు; అర్భకుడు; అనారోగ్యంతో ఎప్పుడూ బాధపడుతూ ఉండేవాడు. ఆయన్ని మా నాన్నే చదివించాడు. నాకు పెళ్లి చెయ్యాలనే భారాన్ని నాన్నపైనించి తొలగించి, ఆయనకు కృతజ్ఞత చూపాలనే వుద్దేశంతో, బావ మా వివాహానికి అంగీకరించాడు. మా పెళ్ళి వైభవంగా జరిగింది.

"కొండేళ్లు గడిచాయో లేదో, ఆయనకు జబ్బుగా వుందనే సాకుమీద నాన్న నన్ను వాళ్లవూరు తీసుకువెళ్లాడు. ఆయన మరణశయ్యపై పడుండే చిరునవ్వుతో నన్ను ఆహ్వానించారు. నాకు దగ్గరకు వెళ్లి సేవ చెయ్యాలనిపించేది. కాని అత్త ఒప్పుకోలేదు. పైగా సిగ్గు.

"కొద్దిరోజుల తర్వాత ఆయన నా జీవితంలో నిప్పులుపోసి అంతర్ధానమయ్యారు. నాకు పిచ్చెత్తినట్టయి విలపించాను. అంతే! అదే నా జీవితపు పునాదుల్ని కూల్చిన సంఘటన. నా కాళ్ళు నరికి వేయబడ్డట్టయింది. నాన్న ఎంతో దుఃఖించాడు - నా గొంతు కోసేనని. ఇంక నా అవస్థ దుర్భరమే! పన్నెండేళ్ళకే వైధవ్యం సంప్రాప్తం కావటం కన్నా ఏ స్త్రీకిగాని జరగాల్సిన ఘోరం ఇంకేముంది?"

అన్నపూర్ణమ్మ గారి చెంపలపై నీటి ముత్యాలు దొర్లసాగాయి - కాసేపు ఆగి ఓపిక తెచ్చుకోసాగింది. మిగతావాళ్లు ఆలోచనలు కట్టివేయబడినట్టు తెల్లబోయి చూస్తున్నారు.

"నేను మళ్ళీ అత్తారింట్లో కాలు పెట్టలేదు. నాన్నదగ్గిరే వుండిపోయాను. నా భర్త పోవటం అమ్మకి భోగంపట్టినట్టయింది. నాలుగు నెలు తిరగడంతోనే అంత పని నాకు అప్పగించి తను రాచిప్పలా కూచునేది. అది చూసిన నాకు తల్లిమీదే హేయభావం కలగనాగింది.

"కాలక్రమంగా మా నాన్న నా తరవాత మరో నలుగురికి పెళ్ళిళ్లు చేశాడు. మా మామయ్యలు కూడా చదువులు పూర్తై వుద్యోగాల్లో చేరారు. అంత బీదతనంలో వుండీ అందరికి ముత్తంమీద గొప్ప సంబంధాలే తెచ్చాడు—అంటే పెద్ద వుద్యోగస్తుల సంబంధాలు! ఆ పెళ్లిళ్లలో ఎక్కడా నా మొహం ఎవరికీ కనపడ నివ్వడానికి వీల్లేకపోయింది. 'శుభముల్లో పెళ్ళి వారొస్తుంటే నువ్వెందుకు ఎదురు?' అనే వారు. అంతవరకూ చాకిరి చేసినా, గత్యంతరం లేక ఓమూల కూర్చొని బాధపడాల్సి వచ్చేది.

"అకస్మాత్తుగా మా అమ్మ పాము కరిచి చావటంతో నాన్న దుఃఖసాగరంలో మునిగాడు. అది నా మీద మరో పిడుగుపాటు.

"అప్పటికి నాకు పాతికేళ్ళు దాటాయి. తన తమ్ముడు ఆచారానికి పనికిరాదని నా జుట్టు తీయించాలని కూచుంది మా అత్త! నేను ప్రతిఘటించాను. కాని వాళ్లు పంతం మానలే. నానా మాటలూ అన్నారు. చివరికి లొంగక తప్పలేదు.

"ఆ వేళ ఎవరూ చూడకుండా అద్దంలో మొహం చూసుకున్నా—మళ్ళీ పదమూడేళ్ల తర్వాత. తల తీసినట్టయింది. 'ఛీ, పాడు ఆచారాలు!' అనిపించి, కొత్తగా భర్త పోయినట్టుగా విలపించాను. రాత్రి కలలో ఆయన కనపడ్డారు: 'ఇంకా బతికున్నా వెందుకు?' అని ప్రశ్నిస్తూ. ఆత్మహత్య చేసుకుందామనుకున్నా. కాని నాన్న? నాన్నకు దిక్కెవరు??

"ఏ దారి తెరిగి వచ్చిందో లేదో, ఏళ్ళై ఏమ్మ నింపిన నాన్న, ఇంటిమీద వెయ్యి రూపాయలు తెచ్చి, మళ్లీ పెళ్ళిచేసుకు వచ్చాడు. ఇంట్లో పాతికేళ్ల కూతురి వైధవ్యం తనకు పట్టనేలేదు - తన సుఖం గురించి ఆలోచించుకున్నాడంతే!

"ఆ దుర్గమ్మగారు వచ్చి నా చేతి పెత్తన

# ★ అన్నపూర్ణమ్మ అనుభవం ★

మంతా లాక్కుంది - ఇక్కట్టు బాపడానికి వచ్చిన ఇల్లాలుగా, ఏం చెయ్యను? అంతా స్వగతం చేశాను. నాన్నని పూర్తిగా లోబర్చుకుంది. అందరి రాకపోకలు, తిండి తిప్పలు ఆవిడ దయా ధర్మ భిక్షాలమీద ఆధారపడేవి. ఆవిడకి పిల్లలు పుట్టడం ఆరంభమవడంతో మా నాన్న మాకు ఇంకా దూరమయ్యాడు. మా పిన్నమ్మ అక్క పేరు జగ్గమ్మ. ఆవిడా విధవావిడే! చెల్లెలు సహాయానికి వొచ్చింది - లేనిపోని దుర్బుద్ధులు కొన్ని నేర్పిపెట్టడానికి. "ఈదుర్బుద్ధులతో బాటు నాన్న దారిద్ర్యంకూడా అధికమవ సాగింది.

"ఈ మధ్యలో పురుళ్ళకనీ, పుణ్యకార్యాలకనీ ఆడ సహాయం కావల్సినవాళ్ళకల్లా నేను తేరగా కనపడేదాన్ని.

"మీ అమ్మకు జబ్బుగావుంటే వచ్చాను. మళ్ళీ మీ ఇల్లు విడవడం పడనేలేదు. మీ అమ్మ హాస్పిటల్‌లో పోయింది - మిమ్మల్ని నా చేతుల్లో వొదిలి.

"మరో మూడేళ్ళలో మీ నాన్న హృద్రోగంతో మరణించాడు. వెంట వెంటనే భాస్కరం తల్లి, నా ఆఖరి చెల్లెలు రోగగ్రస్తులై మరణించారు.

"అప్పటికి మీతో మా నాన్న పూరు చేరాను. ఆయనకు ఎంతో కన్నుకుట్టింది. మీ ఆదరణభారం తలపై వేసుకుని మీ ఆస్థి కాజెయ్యాలనుకున్నాడు. భాస్కరం తండ్రి మళ్ళీ పెళ్ళాడాడు.

"వరుసగా ఇన్ని కష్టాలు ఎవరికీ సంప్రాప్తించవనుకుంటాను - భర్తా, తల్లీ, ముగ్గురు చెల్లెళ్ళు. ఇంతమంది పోవడం. ఒక్కొక్కళ్ళ మరణం నామీద ఓ పిడుగులా పడేది. దిక్కులేని మీకోసం అహోరాత్రాలు విలపించేదాన్ని. దానితో కళ్ళకు పొట్లారంభమైనాయి. నాన్నని అడిగితే ఏదో కాటుక ఇప్పించాడు. నెలలో మసక చూపే మిగిలింది.

"విశాఖపట్నంలో ఒక్క కన్ను బాగు చేస్తామన్నారు. ఏవో జలగలూ అవీ పట్టించారు. ఆఖరికి వున్న చూపు పోగొట్టుకుని ఇంటి ముఖం పట్టాను. తర్వాత తొట్టి వైద్యాలు అవీ. కళ్ళురాలేదు; ఖర్చు అయిందంతే!

"అలాగే అంధురాల్నై ఈ ఇరవైఏళ్ళు మిమ్మల్ని పెంచి పెద్దవాళ్ళను చేశాను. మీరంతా ఇప్పుడు వుద్యోగాల్లో వున్నారు. పెళ్ళిళ్ళై పిల్లలతండ్రు లయ్యారు నా శరీరంలోని దారుఢ్యమంతా మీకే వినియోగించాను. అందులో అబద్ధం లేదు. అందుకే నన్ను అన్నివిధాలా అందరూ ప్రస్తుతించేది. మీకోసం మా నాన్నని కూడా ధిక్కరించాను."

అన్నపూర్ణమ్మగారు మళ్ళీ కాసేపు విశ్రాంతికని ఆగింది. అందరూ నిట్టూర్చి మళ్ళీ పాత గాథల్ని వినడానికి సిద్ధమవసాగారు. భాస్కరం మరో డోసు మందు అందించాడు.

"కాసేపు విశ్రమించు. అనక చెప్పవచ్చులే" అన్నాడు రాముడు.

కాని అన్నపూర్ణమ్మగారు వెంటనే ఆరంభించింది: "ఇంక చెప్పాల్సిందేమీ లేదు. అంతా ఐపోయింది. ఈవేళ ఈ మృత్యుశయ్యమీద ఉన్న నన్ను 'నువ్వు సాధించిందేమిటి?' 'ఏమిటి నీ ఘనత?'. అంటే ఏమీ లేదనే అనాలి. నేను చేసిందంతా నా 'విధి' గానే కన్పడుతుంది.

"నిజం చెప్పాలంటే నా బాల్యంలో ఆ పదేళ్ళూ ఏం సుఖపడ్డానో అంతే! మళ్ళీ సుఖమనేదే ఎరగను. ఏ స్త్రీ జీవితంగాని ఇంత కష్టభూయిష్టమై, ఇన్ని సమస్యలతో నిండివుంటుందనుకోను. జీవితంలో స్వంత సుఖమనేది ఎరగను. భర్తను ఎరగను. భర్తతోటి జీవితాన్ని ఎరగను. బిడ్డల్ని కనడం, సాకడం అసలే ఎరగను.

"అంతే కాదు. నా జీవితంలో అన్నిటికంటె ఆశ్చర్యకరమైన విషయం నా కన్యాత్వం చెడకపోవడమే. ఆడది జీవితమంతా కన్యగా జీవించడం ఎంత కష్టసాధ్యమైన విషయమో మీ ఊహల కతీతమైందే! అదే నా జీవితంలో దారుణం! అవనిలో అతివ లెవరూ అనుభవింపరాని అపూయిత్వం ఇది!

"మొగాళ్ళు చెడ్డవాళ్ళయితే ఆడవాళ్ళు బాధపడ్డం ఉంటుంది. అకాల మరణం పొందుతారు; తల్లి తండ్రుల, అన్నల అనాదరణకి పాత్రులవుతారు; ఆస్తిలేక మలమల మాడిచస్తారు; అత్తల అధికార మదాంధతకీ, ఆడబడుచుల పోరుకీ బలిఅవుతారు; ముష్టి ఎత్తుకు బతుకుతారు; డబ్బుకోసం వ్యభిచరించి కని కష్టపుబతుకు బతుకుతారు. కాని ఇటువంటి అపూయిత్వం ఏ స్త్రీ జీవితంలోను ప్రాప్తించివుండదు.

"ఈ జీవితంలో భర్తా, భర్తతోటి సాంసారిక జీవితం చవిచూడకుండా నిష్కళంకంగా కన్యగా నా జీవితం ముగించాలని నన్ను సృష్టించడంలో భగవంతుడి ధ్యేయమై వుంటుంది."

అన్నపూర్ణమ్మగారు చెప్పడం ఆపింది. అంతసేపూ ఆవిడ కళ్ళ వెంబడి కన్నీటిధారలు కారుతోనే వున్నాయి.

తక్కినవాళ్ళంతా అశ్రుజలపూరిత నయనాల్తో, నోట మాటరాక కొయ్యబొమ్మలైయ్యారు.

అదీ కథ! తర్వాత కథతో మనకి ప్రసక్తి లేదు - ఆవిడ అనతికాలంలోనే శాశ్వత నిద్ర చెందిందనీ, తక్కినవాళ్ళు దుఃఖితులయ్యారనేది మనకి ఊహాతీతమైన విషయం కాదు!

ఆనాటినుండి ఈ కథ విన్నవాళ్ళు 'పాపం!' అని కన్నీటి ముత్యాలు రాల్చని వాళ్ళు లేరు. ★


## కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో

రెండు భాగములు

ఒక్కొక్క భాగం

వెల రూ. 3-8-0

పోస్టుఖర్చు ప్రత్యేకం.






సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి ఆరోగ్యమగు సంతానమును కలుగజేయును.

అన్నిచోట్ల దొరకును సీసా 2/8

కృష్ణా లేబరేటరీ, బెజవాడ